# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

సంపుటి : 01 | సంచిక : 247 | 2026 ఆగస్టు 25, మంగళవారం | పేజీలు : 08 | వెల : ₹ 5/-


## నిత్యకు స్వర్ణం

ఒడిషాలో జరిగిన 52వ జూనియర్ నేషనల్ అక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్ శ్రీ నిత్య సాగి స్వర్ణంతో సత్తాచాటింది.

మహిళల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్ ఫైనల్‌లో నిత్య.. 2 నిమిషాల 24.59 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తచేసి పదపిని గెలుచుకుంది. ఈ పోటీల్లో కర్ణాటక స్విమ్మర్లు ప్రియాన్షి (2:29.13), మీనాక్షి (2:31.99) వరుసగా రజత, కాంస్యాలు సాధించారు.

- పురుషుల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లోనూ తెలంగాణ కుర్రాడు సుహాన్ ప్రీతమ్ మైలారి (2 నిమిషాల 6.62 సెకన్లు) కాంస్యం నెగ్గాడు.




## సింగిల్స్ విజేతలు యంగ్ , అలెక్స్

భారత్ ఆతిథ్యమిచ్చిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో డిఫైండింగ్ ఛాంపియన్ అన్ సె యంగ్ (మహిళలు), అలెక్స్ లేనియర్ (పురుషులు) సింగిల్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచారు.



**మహిళల సింగిల్స్ ఫైనల్ :** దక్షిణ కొరియా అమ్మాయి, ప్రపంచ నంబర్ వన్ ర్యాంకర్ యంగ్.. 21-17, 21-14తో అకానె యమగుచి (జపాన్)ను వరుస గేమ్స్‌లో చిత్తుచేసి టైటిల్‌ను నిలబెట్టుకుంది.



**పురుషుల సింగిల్స్ ఫైనల్ :** ఫ్రాన్స్ కుర్రాడు అలెక్స్.. 21-11, 21-11తో కొదాయ్ సర్యాక (జపాన్)ను చిత్తుగా ఓడించాడు. తద్వారా అతడు ఫ్రాన్స్ తరపున ఈ టోర్నీ సింగిల్స్ విభాగంలో టైటిల్ నెగ్గిన తొలి షట్లర్‌గా రికార్డులకెక్కాడు.

## అమ్మాయిలదీ అదే కథ

అమస్టెలెలితీవీన్: హాకీ ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు ప్రస్థానం ముగిసింది. నెదర్లాండ్స్ చేతిలో పురుషుల జట్టు ఓటమి బాధ మరువక ముందే అమ్మాయిల పోరాటమూ రెండో దశలోనే ఆగపోయింది. ప్రూల్ 'ఈలో భాగంగా ఆడిన మూడు మ్యాచుల్లో రెండు డ్రా చేసుకుని ఒకదాంట్లో ఓడిన సలిమ సేన.. ఆదివారం ఆస్ట్రేలియాతో గేమ్‌ను డ్రాగానే ముగించింది. ఈ మ్యాచ్‌లో గెలిచ సెమస్‌కు చేరాలన్న 52 ఏండ్ల నిరీక్షణకు తెరదించాని యత్నించన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురవగా ఆస్ట్రేలియా సెమస్‌కు అర్హత సాధించింది.



## రేసింగ్ ట్రాక్‌పై అజిత్ కారుకు ఘోర ప్రమాదం..



కోలీవుడ స్టార్ హీరో, ప్రొఫెషనల్ కార్ రేసర్ అజిత్ కుమార్ మరోసారి ప్రమాదం నుండి త్రుటిలో బయటపడ్డారు. యూరప్‌లో జరగుతున్న ఎండ్యూరెన్స్ రేసింగ్ పోటీల్లో అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ పాల్గొంటోంది. ఆదివారం రేస్‌లో అజిత్ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి మరో వాహనాన్ని ఢీకొట్టింది. హైస్పీడ్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అజిత్‌కు ఎటువంటి గాయాలు లేకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## పంత్ భారీ సిక్సర్.. ముక్కలైన స్టేడియం పైకప్పు అద్ధం..!

కొలంబో టెస్టులో రిషభ్ పంత్ తన మార్క్ విధ్వంసం చూపించాడు. మణికట్టు గాయం నొప్పిని భరిస్తూనే కీలక ఇన్నింగ్స్ ఆడిన పంత్ మెరుపు అర్ధ శతకంతో జట్టు భారీ స్కోర్‌లో భాగమయ్యాడు. తన తుఫాన ఇన్నింగ్స్‌తో శ్రీలంక బౌలర్లను హడలెత్తించిన ఈ చిచ్చరపిడుగు.. స్టేడియం పైకప్పు అద్దాన్ని సైతం పగలగొట్టాడు.



## ఆగని 'ఇరుముడి' వసూళ్లు – అమెరికాలో రవితేజ సరికొత్త మైలురాయి

రవితేజ రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'ఇరుముడి' ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకుంది. ఈ చిత్రం ఓవర్సీస్ వసూళ్ల పరంగా ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఈ మూవీతో ఓవర్సీస్ మార్కెట్‌లో రవితేజ సరికొత్త మైలురాయిని అధిగమించాడు. నార్త్ అమెరికాలో ఇరుముడి మూవీ 1 మిలియనే డాలర్లకు పైగా వసూళ్లను సాధించిందని నిర్మాణ సంస్థ అధికారులు వెల్లడించారు. రవితేజ కెరీర్‌లో ఓ సినిమా నార్త్ అమెరికాలో ఈ స్థాయి మార్క్‌ను అందుకోవడం ఇదే మొదటిసారి అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.





ఇంకా చదవండి..

| క్రీడా ప్రపంచం | సినిమా వార్తలు | బిజినెస్ & టెక్ న్యూస్ | ఆరోగ్యం & జీవనం | జ్యోతిష్యం & పంచాంగం | సంపాదకీయం |
|---|---|---|---|---|---|
| • పేజీ 02 | • పేజీ 03 | • పేజీ 04 | • పేజీ 06 | • పేజీ 07 | • పేజీ 08 |